## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలి

**-మున్సిపల్‌లో సమ్మె నోటీసు అందజేత**

**ఘట్‌కేసర్, మే 9, ప్రభాతవార్త:**

కేంద్రప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు చింతల యాదయ్య, ఎన్. నరసింహ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో కలిసి వారు మేనేజర్ వేణుగోపాలరెడ్డి, ఆర్‌ఓ కవితలకు నోటీసు అందజేశారు. 4 లేబర్‌కోడ్‌లను తెచ్చిన కేంద్రం కార్మికుల శ్రమను దోచుకొని కార్పొరేట్ దిగ్గజాలకు దోచిపెడుతుందని లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికుడికి రూ.26,400లు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.బాలరాజు, సత్తెమ్మ, పద్మ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్

## కార్మికుల శ్రమను దోచుకుంటున్న పరిశ్రమలు

**షాబాద్, మే 9, ప్రభాతవార్త:**

వలసకార్మికుల శ్రమను చందనవెల్లి పరిశ్రమల యజమాన్యం దోచుకుంటుందని సిఐటియు చందనవెల్లి ఇండస్ట్రియల్ కన్వీనర్ అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో మే20 దేశవ్యాప్త సమ్మె వాల్‌పోస్టర్‌ను విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చందనవెల్లి పారిశ్రామిక ప్రాంతంలో వలసకార్మికుల శ్రమను పరిశ్రమల యాజమాన్యాలు దోచుకుంటు న్నాయని కార్మికశాఖ అధికారులు మొద్దునిద్రలో ఉన్నారని అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ఫలితంగా 8గంటల పనివిధానంపోయి 12గంటలకు పెరిగిందని అతితక్కువ వేతనంతో వలసకార్మికుల శ్రమను చందనవెల్లి పరిశ్రమలయాజమాన్యాలు దోచుకుంటున్నాయని, ఎస్సిప్రమాదాలుజరిగినా పట్టించుకునే నాథుడు లేకుండాపోయాడని, కార్మికుల సమస్యల పరిష్కారంకోసం మే20న దేశవ్యాప్తంగా కార్మికసంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్లు,బ్యాంకుఉద్యోగులు సమ్మెకుపిలుపునిచ్చారని పేర్కొన్నారు.

## సదరం శిబిరాలకు షెడ్యూల్ విడుదల

**-ప్రకటించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

**తాండూరు, మే 9, ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లాలో మే నెలకు సంబంధించిన సదరం/యుడిఐడి క్యాంపుల షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ షెడ్యూల్‌ను ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈక్యాంపులు జరుగుతాయని వెల్లడించారు. అంగవైకల్యం కోసం 13,16,21 తేదీలలో క్యాంపులు, చెవుడు, మూగ కోసం 23న, అంధులు, తక్కువచూపు బాధితుల కోసం 27న, బుద్ధిమాంద్యం, మానసిక వికలాంగత్వ బాధితుల కోసం 29న క్యాంపులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈక్యాంపుల ద్వారా రెన్యూవల్ కోసం అవకాశం ఉంటుందని, ఈనెల 9,12వ తేదీలలో స్లాట్ బుక్ చేసుకుని ఉంటే సైన తెలిపిన తేదీలలో క్యాంపులకు హాజరుకావాలని సూచించారు.

## లైసెన్సుడు సర్వేయర్లకు శిక్షణ

**-జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్**

**తాండూరు, మే 9, ప్రభాతవార్త:**

లైసెన్సుడు సర్వేయర్ల శిక్షణకు అర్హులైన అభ్యర్థులు మే 17లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూభారతి చట్టం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇంటర్‌లో గణితం 60శాతం నుండి బిటెక్ సివిల్ వరకు అర్హత కలిగిన అభ్యర్థులు మీసేవా కేంద్రాల ద్వారా రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ పరిపాలన, సర్వే, ల్యాండ్ రికార్డ్స్ విభాగం రాష్ట్రంలోని సుమారు 5000వేల మంది లైసెన్స్ పొందిన, ఇప్పేందుకు అర్హత ఉన్న అభ్యర్థులకు తెలంగాణ అకాడమి ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్(తాలిమ్) దరఖాస్తులు ఆహ్వానించిందని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మే 26 నుండి జూలై 26 వరకు 50 ప్రభుత్వ పనిదినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందుకు ఓసి అభ్యర్థులు రూ.10వేలు, బిసి అభ్యర్థులు రూ.5వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

## హెల్త్ సబ్‌సెంటర్ భవన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్ రూరల్, మే 9, ప్రభాతవార్త:**

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో నిర్మిస్తున్న హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన నిర్మాణంలో ప్రమాణాలు పాటించాలని, నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో శ్యాంసుందర్, బాలరాజుగౌడ్, అంబటి రాజు, శివలింగం, అందె మోహన్, శ్రీనివాస్, ఖదీర్, శ్రీశైలం, వెంకటేష్ గుప్త, పులిమామిడి రాజేష్‌గౌడ్, రాము ముదిరాజ్, అజయ్, రాహుల్, సాయికిరణ్ లడ్డు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

**మేడ్చల్, మే 9, ప్రభాతవార్త:**

మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్, అర్బర్జాపేట్, గుండ్లపోచంపల్లి, మేడ్చల్‌లో ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ అధ్వర్యంలో శుక్రవారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వ్యవసాయ సాగులో యూరియా వాడకాన్ని తగ్గించడంతో నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. అదేవిధంగా సాగువిధానంలో పంట మార్పిడి చేయడం ద్వారా చీడపీడల ఉధృతిని తగ్గించవచ్చిని సూచించారు. సాగునీటిని ఆదా చేయాలని, అవసరానికి మించి రసాయన ఎరువులు వాడకూడదని వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వరప్రసాద్, వసంత, పుష్పవల్లి, స్వర్ణలత, టీచింగ్ అసోసియేట్‌లు సౌమ్య, పరుశు రామ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రమేష్, శ్రీనివాస్, పద్మారావు, రమేష్, వెంకట్ రాంరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారిణి తేజశ్వని, సంతోషి, లావణ్య, సాయిరామ్, మణికంఠ, సౌమ్య, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బడిబాట కార్యక్రమం

**-నాణ్యమైన ఉచ్చిత విద్య ప్రభుత్వబడిలోనే ఉంటుంది**

**-మండల విద్యాధికారి మల్లయ్య**



బడిబాట కార్యక్రమంలో బడిపిల్లలతో మండల విద్యాధికారి, మల్లయ్య

**మొయినాబాద్, మే 9, ప్రభాతవార్త:**

కార్యాచరణలో భాగంగా ముందస్తు బడిబాట ఈనెల 9న ప్రారంభించారు, శుక్రవారం ముందస్తుగా బడిబాట కార్యక్రమం మొయినాబాద్ మండలంలో ప్రారంభించారు. మెదటిరోజు నాగిరెడ్డిగూడ గ్రామంలో మండల విద్యాధికారి మల్లయ్య ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమం వారంలో ప్రతి శుక్రవారం అనగా తేది 9.16.23.30, జూన్6 తేది వరకు ఉదయం ఆరుగంటల నుండి 10గంటల వరకు ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది అని మండల విద్యాధికారి తెలియజేశారు. ప్రభుత్వబడుల్లో నాణ్యమైనవిద్యను అందిస్తున్నా మని, వేలకువేలు డబ్బులుకట్టిన పాఠశాలల కంటె మంచి ఉన్నతవిద్య ప్రభు త్వ బడుల్లో ఉంటుందని గ్రామాల్లో తల్లిదండ్రులు తమపిల్లలను హంగు ఆర్భాటాలు, రంగులు, చూసి ప్రైవేటు పాఠశాల వలలోపడి మోసపోవద్దని అన్నారు. అన్నీ ఉచితంగా ఉన్న ప్రభుత్వబడిలోనే మీపిల్లలను చేర్చాలన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లయ్య, ప్రాథమికోన్నతపాఠశాల నాగిరెడ్డిగూడ ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయబృందం, విద్యా ర్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పును తగ్గించండి..భూనష్టపరిహారాన్ని పెంచాలి

**-ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం..భూసేకరణ, ఉపాధి కల్పనకు**

**-తూంకుంటలో జరిగిన గ్రామసభలో బాధితుల మొర**

**-పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ జెఎల్‌బి హరిప్రియ**



గ్రామసభలో పాల్గొన్న అదనపుకలెక్టర్ హరిప్రియ, ఆర్డీఓ, భూసేకరణ అధికారి, తహసీల్దార్

**శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త:**

నగరంలోని ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ (తూంకుంట సర్కిల్) వరకు ఎలివేటెడ్ కారిడార్ రోడ్డునిర్మాణం చేపడుతున్నందున దీనిలో రోడ్డువెడల్పును తగ్గించాలని, భూనష్టపరిహారంను ప్రైవేట్ వేల్యుయేషన్ ప్రకారం బాధితులకు చెల్లించాలని భూబాధితులు తూంకుంటలో జరిగిన గ్రామసభలో అధికారులను కోరారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయం వద్ద కారిడార్ రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణ-పునరావాస, ఉపాధికల్పనకు తూంకుంట, హకీంపేట్, పోతాయిపల్లి గ్రామాలకు సంబంధించి గ్రామసభను మేడ్చల్‌జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన గ్రామసభలో బాధితులు పేర్కొంటూ కారిడార్ రోడ్డునిర్మాణం జరుగుతున్నందున రోడ్డువెడల్పును 200ఫీట్లనుంచి100 ఫీట్లకు తగ్గించాలని, రోడ్డువెడల్పులో భూములు, ఇళ్లు, వ్యాపారభవనాలు, షాపులు, ఆస్తులు కోల్పోతున్న వారికి ప్రైవేట్ వేల్యుయేషన్ ప్రకారం భూనష్టపరిహారం చెల్లించాలని బాధితులు కోరారు. మాకు జీవనాధార వ్యాపారంగా షాపులు నడుపుకుంటున్నామని ఉపాధి కోల్పోనున్నట్లు, స్వయం ఉపాధికల్పనకు తగుచర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డువెడల్పును 100ఫీట్లకు తగ్గించాలని బాధితులు కోరారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వాలని వారు కోరారు. గతంలో పలుసార్లు గ్రామసభలు పెట్టారని అయితే బాధితుల గోడును పట్టించుకోలేదని జవాబు ఇవ్వలేదని అన్నారు. ఇకనైనా జిల్లాకలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అయితే రోడ్డువెడల్పులో పలు పురిషాపులు, ఇళ్లు కోల్పోవలసివస్తుందని, మున్సిపల్ అధికారులు మాత్రం ఇంటి పన్నులు, ఆస్తి పన్నులు చెల్లించాలని వత్తిడి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామసభలో తెలిపిన విషయాలన్నింటిని ఉన్నతాధికారుల,ప్రభుత్వ దృష్టికి తీసుకవెళతామని బాధితులు అడిగిన సందేహాలను రాసుకోవటం జరిగిందని సంబంధిత అధికారులు వివరించారు. ప్రభుత్వం ఈ కారిడార్ రోడ్డును నిర్మిస్తున్నందున కింద రోడ్డువెడల్పును తగ్గించాలని, భూనష్టపరిహారాన్ని ప్రైవేట్ వేల్యుయేషన్ ప్రకారం చెల్లించాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈగ్రామసభలో జిల్లా భూసేకరణ ఇన్‌చార్జి అధికారి, మల్కాజ్‌గిరి ఆర్డీఓ శ్యామ్‌ప్రకాశ్, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరి రెడ్డి, పలువురు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన అదనపు కలెక్టర్



కొనుగోలుకేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపుకలెక్టర్ లింగ్యానాయక్

**పరిగి, మే 9, ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం సుల్తాన్పూర్ గ్రామంలోని డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపాలని సెంట్ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇచ్చారు. . జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలపారు. ఇప్పటివరకు 13,425 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసి రైతులకు సుమారుగా రూపాయలు 12.88 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వరి దాన్యమును రైస్ మిల్స్ పంపినట్లు తెలిపారు. తనిఖీల లో డిఎస్ఓ వి.మోహన్ బాబు, డిఎం డి.మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలతో భూవిక్రయం.. నిందితుడి రిమాండ్

**-ప్లాట్ల కొనుగోలు దారులకు మోసం**

**ఘట్‌కేసర్, మే 9, ప్రభాతవార్త:**

తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని తిరిగి విక్రయించిన కేసులో నిందితుడు పరారీలో ఉండగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాం తెలిపారు. హైదరాబాద్ నల్లకుంటకు చెందిన బి.సురేందర్ రెడ్డి మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం కొర్రెముల సర్వేనంబర్లు 740/పార్ట్, 741/పార్ట్, 742/పార్ట్ లోని 6ఎకరాల భూమిలో 2006 సంవత్సరంలో జరిగిన రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్ల ద్వారా కొనుగోలు చేశాడు. లేఅవుట్ చేసి స్థలాలను యాజమానులు వేర్వేరు అమ్మకపు పత్రాల కింద కొనుగోలు చేయగా కట్కూరి ప్రభాకర్‌రెడ్డి అనే వ్యక్తి 2005 డిసెంబర్ 2న అదే సర్వేనంబర్లలో 6,292 గజాల స్థలాన్ని జిపిఎ రిజిస్టర్ డాక్యుమెంట్ 15909/2005 ద్వారా చేసుకొని పి.సోమిరెడ్డిలకు 6317/06, 6318/06 ద్వారా విక్రయించాడు. ఈభూమిని ప్రభాకర్‌రెడ్డి ఇతరులకు కూడా విక్రయించి మోస ం చేయడంతో కొనుగోలుదారులు గుర్తించి ప్రభాకర్‌రెడ్డిపై ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా 335/2011 ద్వారా కేసు నమోదు చేశారు. ఈకేసులో నిందితుడు ప్రభాకర్‌రెడ్డి బెయిల్‌పై విడుదలైన తర్వాత తిరిగి 31పత్రాలను నకలు పత్రాలుగా సృష్టించి తన ఒరిజినల్ సేల్ కమ్ జిపిఎ నెంబర్ 15909/2006 తో 2006 డిసెంబర్2న లింక్‌డాక్యుమెంట్ నెంబర్ ప్రస్తావించి ఫిర్యాదు దారుడి భూమిలోని ప్లాట్లను భౌతికంగా చూపించాడు. డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కొనుగోలు చేసి వ్యక్తులు ఫిర్యాదుదారుడి భూమిలోకి చొరబడి సమస్యలు సృష్టించారు. నిందితులు, ఇతరులు కలసి తప్పుడు పత్రాలను తయారు చేసి భూమిని అక్రమించడానికి ప్రయత్నించారు. ఈవ్యవహారంలో సిఐ 124/2019 సెక్షన్ 420కింద కేసు నమోదుచేసి దర్యాప్తుకు అప్పటి ఎస్ఐ ఎం.విజయకృష్ణమూర్తికి కేసును అప్పగించారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత కోర్టులో నిందితుడు ప్రభాకర్‌రెడ్డిపై చార్జ్‌షీట్ దాఖలు చేయగా కేసు 3సంవత్సరాలుగా కొనసాగుతున్నది. నిందితుడు ప్రభాకర్‌రెడ్డి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. దీంతో కోర్టు నిందితునిపై నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీచేసింది. ఈమేరకు గురువారం ఘట్‌కేసర్ పిసిలు అంజయ్య, సురేశ్‌లు నిందితుడు కట్కూరి ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్ కొండాపూర్‌లోని స్ప్రింగ్‌వాలీ కాలనీలో అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచామని సిఐ పందిరి పరుశురాం తెలిపారు.

## కొనుగోలుకేంద్రాల ఆకస్మిక తనిఖీలు



కొనుగోలుకేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ హరిప్రియ

**శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త:**

శామీర్‌పేట, అలియాబాద్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మేడ్చల్ జిల్లా ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ జెఎల్‌బి హరిప్రియ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలుచేశారు. శుక్రవారం శామీర్‌పేట, అలియాబాద్ గ్రామాల్లో ఉన్న ధాన్యం కొనుగోలుకేంద్రాలను జిల్లా అధికారులతోకలిసి ఆమె సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ మాట్లాడుతూ వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని రైతులకు సూచించారు. క్రమ పద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలుకేంద్రానికి వచ్చేటట్లుగా చూసుకోవాలని కోరారు. తగినంత హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రక్రియను వేగవంతం చేయాలని, వడ్లు దింపుకొనే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయాకేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. రైతు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయటం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు సమష్టిగా పనిచేసి జిల్లాకు, ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలు విషయంలో మంచి పేరు తీసుకరావాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎల్.సుగుణబాయి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, కేంద్రాల ఇన్‌చార్జిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోట్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులకు రూ.89.30కోట్లు

**-త్వరలో జుంటుపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి నిధులు**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, మే 9, ప్రభాతవార్త:**

కోట్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులకు రూ.89.30కోట్లు నిధులు మంజూరయ్యాయని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి కోట్‌పల్లి ప్రాజెక్టు నీరు వృథా కావడంతో రైతుల ఇబ్బందులను రాష్ట్రశాసనసభాపతి ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి రైతుల సమస్య పరిష్కారానికి చొరవ చూపడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం పట్ల యావత్ రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం చిలుకవాగు, గొల్లచెరువు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. గతంలో ఉన్న పాలకులు కోట్‌పల్లి ప్రాజెక్టు అభివృద్ధిని విస్మరించారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.89.30కోట్ల నిధులతో ప్రాజెక్టు కెనాళ్ల మరమ్మతులు చేస్తామని తెలిపారు. త్వరలో టెండర్లు ఆహ్వానించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రాజెక్టు అభివృద్ధి పనులు పూర్తయితే సుమారు 9400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జుంటుపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి కూడా రూ.8కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని వివరించారు. కెనాళ్లను అభివృద్ధిపరిచి 4500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తాండూరు ప్రాంతంలోని రోడ్ల అభివృద్ధికికూడా కృషిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వెల్లడించారు.

## నరేంద్రమోడీ విచార్‌మంచ్ జాతీయస్థాయి ట్రైనింగ్‌క్యాంపు

**-రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టి.మధుసూదన్‌గౌడ్

**ఘట్‌కేసర్ రూరల్, మే 9, ప్రభాతవార్త:**

ఈనెల 13వ తేదినుండి 15వ తేదివరకు నరేంద్రమోడీ విచార్‌మంచ్ జాతీయస్థాయి ట్రైనింగ్‌క్యాంపు ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో నిర్వహిస్తు న్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు టి.మధుసూదన్‌గౌడ్ శుక్రవారంనిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అన్నోజిగూడ సంస్కృతి టౌన్‌షిప్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరేంద్రమోడీ విచార్‌మంచ్ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ జాతీయ కమిటీ అధ్యక్షుడు రవిచాణక్య ఆధ్వర్యంలో శిక్షణతరగతులశిబిరం జరుగుతుందని తెలిపారు. ఈశిక్షణశిబిరానికి తెలంగాణలోని అన్నిజిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులతోపాటు కార్యవర్గసభ్యులు విధిగా హాజరుకావాల్సిందిగా కోరారు. ఈక్యాంపుకు తెలంగాణలోని నరేంద్రమోడీ విచార్‌మంచ్ ప్రతినిధులు హాజరుకావాల్సిందిగా కోరారు. విలేకరుల సమావేశంలో రాష్ట్రకమిటీ అధ్యక్షుడి తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగార్జునసింగ్, రాష్ట్ర లీగల్‌సెల్ కన్వీనర్ గట్టు కార్తీక్ పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్ జయప్రదం చేయండి



ఉపాధికార్మికులతో వ్యవసాయ కార్మికుల సంఘం నాయకులు అంజయ్య

**యాచారం. మే 9, ప్రభాతవార్త:**

యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో వ్యవసాయకార్మికసంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ఉపాధికూలీల దగ్గరికివెళ్ళి వారిసమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య మాట్లాడుతూ....ఉపాధిహామీ చట్టంలో అనేకమార్పులుచేసి క్రమంగా కూలీలకు దూరంచేసేపనిలో బిజెపి కేంద్ర ప్రభుత్వం వుందని గ్రామంలో 3నెలల నుండి పనిచేస్తున్నా నేటికీ డబ్బులు రాకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రతివారం రావాల్సిన కూలీడబ్బులు నెలలు గడిచినా రాకపోతే ఎట్లా బ్రతికేది అని కూలీలు ఆవేదన చెందుతున్నారు. మార్చిలో కొత్తపని ప్రారంభం ఐనప్పటికీ బిజెపి ఉపాధిహామీ చట్టంలో తెచ్చిన మార్పుల వలన గ్రామంలో 600మంది కూలీలు ఉన్నా పనిచేసేది మే గడుస్తున్నా 150మంది దాట లేదన్నారు. ఉపాధిలో రోజువారి కూలీ రూ.307 నిర్ణయించినా కొలతల కారణంగా కూలీపడటం లేదన్నారు. ప్రభుత్వం పెద్దలపైన మోయలేని భారం మోపుతుంది కాని కూలీల రెక్కలకష్టం పెంచడంలేదన్నారు. కనీసవేతనచట్టం ప్రకారం రోజుకూలీ రూ.600 ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వడంలేదు. కూలీ నిర్ణయించిన ప్రకారంగా కొలతలతో సంబంధం లేకుండా రూ.307 ఇవ్వాలన్నారు. సంవత్సరానికి 100రోజులు పని సరిపోవడం లేదు 200 రోజులు పెంచాలని, పేస్లిప్పులు ఇవ్వడం లేదని, దీనివలన కూలీ ఎంత వస్తుందో తెలియని పరిస్థితి ఉందని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ఉందని ఆరోపించారు. పాతపద్ధతిలో గ్రూపులు ఏర్పాటు చేయాలని, సమ్మర్ అలవెన్స్, ప్రయాణచార్జీలు ఇవ్వాలని, మెడికల్‌కిట్టు అందుబాటులో ఉండటంలేదని అన్నారు. దెబ్బలు తగిలినప్పుడు ప్రథమ చికిత్స చేసుకోకుండా మాల్ కేంద్రం రావాల్సి వస్తుందని, త్రాగునీళ్లా లేవు, నీడాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఫీల్డు అసిస్టెంట్ లేక సీనియర్ మేట్ 9సంవత్సరాల నుండి పని చేయిస్తున్నారు. సంవత్సరం నుండి జీతం ఇవ్వడం లేదు, చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వేతనంలేకుండా పనిచేయిస్తున్నారని వెంటనే వారికి జీతం ఇచ్చి ఫీల్డ్ అసిస్టెంట్‌గా ప్రమోట్ చేయాలన్నారు. కూలీలందరికి పనికల్పించాలని ఉపాధిహామీ చట్టానికి సరిపడా నిధులు పెంచాలి. వాయిదా పద్ధతి లేకుండా కూలీలకు పనికల్పించాలి. ఎర్రజెండా పోరాటం వలన వచ్చిన ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యంచేసే కుట్ర బిజెపి మానుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని ఆయన తెలిపారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి : బానుక నర్మధ



7వ వార్డు శాస్త్రి నగర్‌లో ఓపెన్ నాలా పనులను ప్రారంభిస్తున్న బోర్డు మెంబర్ బానుక నర్మధ

**కంటోన్మెంట్,మే 9 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. శు క్రవారం 7వ వార్డులోని లాల్ బజార్ శాస్త్రి నగర్‌లో రూ. 7లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ నాలా పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ ఈటెల రాజేందర్ సహాయ సహకారాలతో ఎంపీ,బోర్డు నిధులతో కంటోన్మెంట్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పవన్,ప్రశాంత్, శ్రీధర్‌రెడ్డి, మనోహర్, మల్లేశ్, తరుణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం



2వ వార్డు రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేసస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,మే 9 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 2వ వార్డులోని శ్రీ కాశీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రహారీగోడ, ఆలయ సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణానికి శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. స్వామి వారి ఆశీసు ్సలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులు

**-టియూడబ్ల్యూజే వినతిపై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి హామీ**

**నిజాంపేట్, మే 9, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను జారీ చేసేందుకు సత్వర చర్యలు చేపడతామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. దీనస్థితిలో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డులను అందించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ శుక్రవారం మంత్రిని కోరారు. గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## రైతును మోసం చేసిన వారిపై సిఎం చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న పబ్బతి శ్రీకృష్ణ. పక్కనే బాధితుడు డా.బి.కృష్ణ

**సైఫాబాద్, మే 9 ప్రభాతవార్త:** ఒక బాధ్యతాయుతమైన పోలీస్ వృత్తిలో ఉండి అమాయకులను లక్ష్యంగా చేసుకుని వారిని మాయ మాటలతో నమ్మించి మోసం చేసిన చేవెళ్ళ ఎసిపి కిషన్‌పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ విజ్ఞప్తి చేశావరు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర డిజిపి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏరా ్పటు చేసిన విలేకరుల సమావేశంలో బాదితుడు డా.బి.కృష్ణతో కలిసి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా రాచాల పల్లిలో కృష్ణకు వంశపారంపర్యంగా వచ్చిన 7 ఎకరాల 33 గుంటల భూమిని విక్రయించేందుకు కృష్ణ తన సమీప బంధువు ద్వారా రియల్ ఏస్టేట్ వ్యాపారి, ఎసిపి కిషన్ వద్దకు వెళ్ళి విషయం తెలియజేయడం జరిగిందన్నారు. ఆ భూమని కిషన్ ఇతరులకు 7 కోట్లకు విక్రయించి 3 సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు కృష్ణకు డబ్బులు చెల్లించకుండా వేదింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 22న కొత్తకోటలో బిసి చైతన్య సదస్సు



బీసీ చైతన్య సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సోషల్ డెమోక్రటిక్ జేఏసీ జాతీయ చైర్మన్ కోలా జనార్ధన్ తదితరులు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:**

వెనుకబడిన కులాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో 'బీసీ చైతన్య సదస్సు' నిర్వహిస్తున్నట్లు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం కాచిగూడలోని సోషల్ డెమోక్రటిక్ జేఏసీ కార్యాలయంలో బీసీ చైతన్య సదస్సు పోస్టర్ను కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సోషల్ డెమోక్రటిక్ జేఏసీ జాతీయ చైర్మన్ కోలా జనార్ధన్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు అన్ని స్థాయిలలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి ఆర్డినెన్స్ ద్వారా చట్టబద్ధత కల్పించాలన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదిక బడ్జెట్లో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. 60 శాతం జనాభా ఉన్న బీసీలకు న్యాయం చేస్తే ఖిసామాజిక న్యాయం ఏర్పడుతుందని, మహిళా బిల్లును సవరించి 33 శాతం నుంచి 50శాతం వరకు పెంచుతూ అన్ని కులాల మహిళలకు జనాభా ప్రకారం ప్రాతినిధ్యం కల్పిస్తేనే సమసమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సోషల్ డెమోక్రటిక్ మహిళా జేఏసీ జాతీయ చైర్‌పర్సన్ స్వరూప, బీసీ జేఏసీ రాష్ట్ర నేతలు సూర్యనారాయణ, రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి..

**-సిఐటియు జిల్లా నాయకులు చంద్రశేఖర్**

**నిజాంపేట్, మే 9, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల మార్చి నెల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఏప్రిల్ మాసంలో 28వ తేదీ పెండింగ్ వేతనాలపై మున్సిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఆ సందర్భంగా కమిషనర్ ప్రమేయంతో మేనేజర్ పవన్ కుమార్ ధర్నాను ఉద్దేశించి పెండింగ్ వేతనాలు మే రెండవ తేదీ మార్చి ఏప్రిల్ 2 మాసాల వేతనాలు చెల్లిస్తామని వాగ్దానం చేశారన్నారు. ధర్నా అనంతరం మేనేజర్‌తో చర్చించినప్పుడు ట్రెజరీకి పంపిన మార్చి నెల చెక్కు ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉన్నదని ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో అప్రూవల్ అయిన తర్వాతనే వేతనం వస్తుందని చెప్పన్నారన్నారు. ధర్నా రోజు చెక్కు క్యాన్సిల్ చేసి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కనీసం ఏప్రిల్ నెల వేతనం కూడా పూర్తిగా కార్మికులందరికీ అందలేదు. ఈ విషయమై మేనేజర్ స్పందిస్తూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మున్సిపల్ నిధులు ఉన్నప్పటికీ బ్యాంకు అధికారులు కార్మికులకు జమ చేయడంలో ఆలస్యం అవుతుందన్నారు. ఈ విషయమై వెంటనే ప్రభుత్వ బ్యాంకుకు నిధులు మళ్లించాలని యూనియన్ కోరడమైనది. ఇది ప్రభుత్వం తీసుకోవాల్సి న నిర్ణయం మా పరిధిలోలేదని చెప్పారన్నారు. కార్మికుల గ్రూపులకు సంబంధించి అకౌంట్స్ ను యాక్సిస్ బ్యాంకుకు మార్చి ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మార్చి నెల వేతనం చెల్లింపులు మేము చేయగలిగినది ఏమీ లేదని మేనేజర్ పవన్ కుమార్ వెల్లడించడమైనది. వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు పెండింగ్ వేతనాల విషయమై సమస్యను పరిష్కరించి కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఫైనాన్స్‌లోని ఉన్నతాధికారులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల చెక్కులను మాత్రమే అప్రూవల్ చేయకుండా వేతనాలు సమయానికి చెల్లించకుండా ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులందరూ ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ సామాజిక తరగతులకు సంబంధించిన వారిని గుర్తు చేశారు. వెంటనే కార్మికుల కడుపుమంట ఆక్రోసాన్ని గుర్తించి ప్రభుత్వమే బాధ్యత వహించి మున్సిపల్ అధికారులు వెంటనే కార్మికుల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పెండింగ్ వేతనాలు విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులందరూ ఐక్యమై పోరాడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగశేషు, చిన్న, నరసింహ, మహిపాల్, నాగయ్య, నరసింహ, శీను, అలివేలు, మనీ, లక్ష్మీ, నరసమ్మ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న కార్మికులు, సిఐటియు నాయకులు

## సమకాలీన పరిస్థితులు-సవాళ్లు అనే అంశంపై సెమినార్

**చిక్కడపల్లి, మే 9 ప్రభాతవార్త:** ఫాసిజం మీద సోవియట్ యూనియన్ సాధించిన విజయం సందర్భంగా సమకాలీన పరిస్థితులు-సవాళ్లు అనే అంశం పైన తేదీ శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎస్. వీరయ్య మాట్లాడుతూ ఫాసిజాన్ని ఓడించడం కోసం నాటి సోవియట్ యూనియన్ అనేక త్యాగాలు చేసి ప్రపంచాన్ని రక్షించిందని, ఫలితంగా 2 కోట్ల మంది ప్రజలు బలిదానం చేశారన్నారు. ఫాసిస్ట్ హిట్లర్ సైన్యం పై ఎర్ర సైన్యం విరోచిత పోరాటం చేసి హిట్లర్ సైన్యాలను జర్మనీ రాజధాని బెర్లిన్ వరకు తరిమి కొట్టారని, బెర్లిన్ పార్లమెంట్ పై ఎర్రజెండా ఎగుర వేశారన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా వచ్చిన మహా ఆర్థిక మాంద్యం పాలక వర్గాలు,పెట్టుబడి దారులు ఇటలీ, జర్మనీలో ఫాసిజాన్ని పెంచి పోషించారని అన్నారు. హిట్లర్ జాతిదురాభి మానాన్ని పెంచి అనేక మందని చంపి వేయించాడన్నారు. నేడు అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలు ఇతర దేశాల మీద పెత్తనం చేస్తున్నదని ఇజ్రాయెల్ పాలస్తీనా మీద దాడి చేసి అమాయక ప్రజలను హత్యలు చేస్తున్నారన్నారు.నేడు ఫాసిజం కొత్త పద్ధతులలో ముందుకు వస్తున్నదని అన్నారు. కావున సోవియట్ యూనియన్ ఫాసిజం పై చేసిన పోరాట స్ఫూర్తితో ఎక్కడ ఫాసిస్ట్ లక్షణాలున్నా మనం పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ సెమినార్ కు సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ అధ్యక్షత వహించారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు . శ్రీనివాస్ద్. శ్రీనివాస్ రావ్ద. దశరథ్ద. మహేందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో జాప్యంపై జలమండలి లైన్‌మెన్లపై చర్యలు తీసుకోవాలి

**- మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

**నార్సింగి, మే 9 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీలో నీటి సరఫరాలో జరుగుతున్న జాప్యానికి కారకులైన జలమండలి లైన్‌మెన్లపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. శుక్రవారం నమస్తే మణికొండలో భాగంగా అల్కాపురి కాలనీ రోడ్డు నెంబర్-1లో బిఆర్ఎస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ జల మండలి అధికారుల అజమాయిషి కరువై లైన్‌మెన్లు ఆడిందే ఆట, పాడిందే పాటగా కొనసాగుతుందని ఆరోపించారు. డబ్బులు దండు కొంటూ ఒక కాలనీలో వరుసగా రెండు గంటల పాటు మంచినీటిని వదులుతున్నారని, డబ్బులు ఇవ్వలేని కాలనీలకు నీటిని వదులడం లేదన్నారు. జల మండలి ఉన్నతాధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించాలని, పాత లైన్‌మెన్లను మరో చోటికి బదిలీ చేసి కొత్త వారికి బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ పార్కులో నీటి రిజర్వాయర్‌ను ప్రారంభించి నాలుగు నెలలైనా దాని నుంచి నీటిని సరఫరా చేయడం లేదన్నారు. అలాగే కాలనీలో ఉన్న ఖాళీ ప్లాట్లు, రోడ్లకు ఇరువైపులా చెత్త పేరుకుపోతున్నా మున్సిపల్ అధికారులు చోద్యం చేస్తున్నారన్నారు. కరెంటు సరఫరా సవ్యంగా లేదని, వీధి దీపాలు వెలుగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పైన తెలిపిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు తాము ఫిర్యాదు చేస్తామని, సకాలంలో వాటిని పరష్కరించాలని, లేని ఎడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సీతారాం ధూళిపాళ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరేందర్, అందె లక్ష్మణ్‌రావ్, ఏర్పుల శ్రీకాంత్, బొమ్మ పేంద్రనాథ్‌రెడ్డి, ఆరిఫ్ మహ్మద్, రాజేంద్రప్రసాద్, సుమనళిని, శ్రీధర్, కలీల్ తదితరులు పాల్గొన్నారు.



మణికొండ అల్కాపూర్ రోడ్డు-1 పరిసరాల ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

## జవాన్లకు అమ్మ అండగా ఉండాలని దీపాలు వెలిగించిన మహిళలు..

**బేగంపేట మే 9,ప్రభాతవార్త**

భారత్ పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపధ్యంలో భారత సైనికులకు సంపూర్ణ విజయాన్ని అందించాలని,వారికి ధైర్యాన్ని ఇచ్చి అన్ని వేళలా అండగా ఉండాలని,కోరుకుంటూ బేగంపేట ప్రకాశం నగర్‌లోని రామలింగేశ్వరస్వామిదేవస్థానంలోని శ్రీభూలక్ష్మీదేవి ఆలయంలో ఆలయ నిర్మాణ దాత విశాల్‌సుధాం నేతృత్వంలో మహిళలు శుక్రవారం సాయంత్రం అమ్మ వారికి పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో భారతదేశ చిత్ర పటాన్ని చిత్రీకరించి 5సార్లు అయిగిరి నందిని పారాయణం చేసుకుని భారతదేశ చిత్ర పటంపై దీపాలు వెలిగించారు.ఆపరేషన్ సింధూర్‌లో అమ్మ వారు భారత్ సైనికులకు ధైర్యాన్ని నింపాలని వారికి అన్ని సమయాలలో అండగా నిలవాలని వారంతా అమ్మ వారిని కోరుకున్నారు.ఈ సందర్భంగా విశాల్ సుధాం మాట్లాడుతూ అమ్మ వారు భారత్ సైనికులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించేలా శక్తినివ్వాలని,ప్రజలంతా భారత్ జవాన్లకు అండగా నిలవాలని కోరుతున్నానన్నారు.



ఆపరేషన్ సింధూర్ లో భారత్ విజయం సాధించాలని కోరుతూ శ్రీభూలక్ష్మీదేవి ఆలయంలో దీపాలు వెలిగించిన మహిళలు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, మే 9, ప్రభాతవార్త**

నేడు ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు 11కేవీ జీపిఆర్, రిసినియా, ప్రణీత్, వెంకట్ ప్రణీత్, తరుణ్ భస్వానీ, ఎస్ఎల్‌జీ, శ్రీ హోమ్స్, సాయి నగర్ ఫీడర్‌లలోని ఐడిపిఎల్ కాలనీ, జీపిఆర్ లేఅవుట్, బ్లాక్ డైమండ్ కాలనీ, ప్రణీత్ యాంటిల్లా, రిసినియా స్కైయాన్, ఏపిఆర్ ప్రణవ్ యాంటిల్లా రోడ్, ఎస్‌జేబి హిల్స్ రోడ్, బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, తరుణ్ భాస్వానీ, శ్రీ హోమ్స్, కెఆర్‌సిఆర్ కాలనీ, సాయి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో కోరారు.

**ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్‌లో..**

ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్‌లో నేడు ఉదయం 09:00 నుండి 11:00 గంటల వరకు మైటాస్ సబ్ స్టేషన్ నుండి 11కేవీ వెంకట్ సాయి ఫీడర్, 11కేవీ పాండురంగ ఫీడర్, 11కేవీ వజ్ర నిర్మాణ్ ఫీడర్‌లలోని వెంకట్ సాయి ఎన్‌క్లేవ్, బాటా షోరూమ్ వెనుక వైపు, వెర్టెక్స్ విల్లాలు, ఆదిత్య సరస్సు, తిరుసంకల్ప్, శ్రీ బాలాజీ, లేక్ రిడ్జ్ అపార్ట్‌మెంట్లు, వజ్ర పుష్పక్ ప్రాంతాలు.. అలాగే ఉదయం 10:00 నుండి 10:30 గంటలు వరకు మయూరి నగర్ సబ్ స్టేషన్ నుండి 11కేవీ కెటిఆర్ ఫీడర్ లో కెటిఆర్ కాలనీ, కెఎన్ఆర్ కాలనీ, బాలాజీ హిల్స్, శ్రీనివాస హౌసింగ్ సొసైటీ, వినాయకనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని నిజాంపేట్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు కరెంటు సరఫరాలో కోత

**నార్సింగి, మే 9 ప్రభాతవార్త :** కొత్త సర్వీసులను రిలీజింగ్ చేస్తుండటం వలన నేడు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ వి.మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. నార్సింగి -1 సబ్ స్టేషన్ 11.కేవీ శ్రీనగర్ పీడర్ పరిధిలో ఉదయం పది గంటల నుంచి పదిన్నర గంటల వరకు గండిపేట, శ్రీనగర్ కాలనీ, గ్రేహోమ్స్ ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదు. అలాగే 11.కేవీ బృందావన్ కాలనీ ఫీడర్ పరధిలో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి పది గంటల వరకు బృందావన్ కాలనీ మొత్తం, 11.కేవీ వీరభద్ర ఫీడర్ పరిధిలో ఉదయం పదిన్నర గంటల నుంచి 11.గంటల వరకు వీరభద్ర టెంపుల్, గ్రేహోమ్స్, ఇఐపిఎల్ ప్రాంతాలలో కరెంటును నిలిపి వేస్తున్నారు. మార్కెట్ యార్డ్ సబ్‌స్టేషన్ 11.కేవీ సాయిబాబా టెంపుల్ పీడర్ పరిధిలో సాయంత్రం నాలుగున్నర గంటల నుంచి ఐదు గంటల వరకు గిరిగిరిగడ్డ, నార్సింగి గ్రామం, ముప్పావిల్లాస్, ముప్పా అలేఖ్య ప్రాంతాలలో, 11.కేవీ పిజి కాలేజ్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుంచి నాలుగున్నర గంటల వరకు ఫేయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవివి కాలనీ, ఫైనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. అలాగే వట్టినాగులపల్లి సబ్ స్టేషన్ ,ఇబ్రహీంభాగ్ సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు సరఫరా ఉండదని ఏఈ మణికంఠ వివరించారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా తమకు సహకరించాలని కోరారు.

## రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలి

**-తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:**

బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ ఆగర్వాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, సమర్పణ్ ఆధ్వర్యంలో శుక్రవారం మా వైష్ణోవ్ గోశాలలో పశువులకు పశుదాణాను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాచిగూడలోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను గోవధ నిరసన రోజుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆక్రమంగా తరలిస్తున్న గోసంతతిని చెక్‌పోస్టుల వద్ద నుంచే తిరిగి పంపించి వేయాలని ఆయన కోరారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న మండలాల్లో స్పెషల్ టాస్క్ ఫోర్చును మరింత బలోపేతం చేయాలని సూచించారు. గోవదను అరికట్టేందుకు. హైదరాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్, మెదక్, మల్కాజిగిరి, రంగారెడ్డి తదితర జిల్లాల్లో గోవధ నిషేధంపై పీస్ కమిటీలతో అధికారులు సమీక్షలు నిర్వహించాలని కోరారు. పశువుల ఆక్రమ రవాణాపై రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒడిస్సా.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల నుంచి అక్రమంగా పశువులు నిత్యం వేల సంఖ్యలో నగరానికి వస్తున్నాయన్నారు. పశువుల అక్రమ రవాణాపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో కటేశాలకు పశువల తరలింపు పెరిగి పోతుందన్నారు. ఒంటెలు తెలంగాణలోకి తీసుకురావద్దని హైకోర్టు ఆదేశాలున్నా పట్టించుకోకుండా నగరానికి ఒంటెలను తీసుకువచ్చి మాంసం విక్రయిస్తున్నారని. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బక్రీద్ సందర్భంగా పశువుల ఆక్రమ రవాణా మరింత ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున నిఘా కట్టుదిట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గో సేవకులు దీపక్ దయాల్ దాదాను ఘనంగా సత్కరించి ఆభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ప్రతినిదులు ప్రేమచంద్ మునోద్, మహేందర్ గుప్తా. శివరాజ్ సుంత్వాల్ మహారాజ్. తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్,సమర్పణ్ ఆధ్వర్యంలో గోశాలలో పశువులకు పశుదాణాను ఆయన పంపిణి చేస్తున్న మహేష్ అగర్వాల్

## త్వరలోనే డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు కేటాయిస్తాం

**-హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రాన్ని అందిస్తున్న బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్

**చిక్కడపల్లి, మే 9 ప్రభాతవార్త:**

గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానంద నగర్ బస్తి వాసులకు వెంటనే ఇళ్ల కేటాయించాలని శుక్రవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనిరుద్ దురిశెట్టిను బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. బస్తి వాసుల ఇళ్లను రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు కూల్చి ఏడాదిన్నర కావొస్తున్న ఇంత వరకు బాధితులకు ఇళ్లను కేటాయించలేదని, వెంటనే నిరాశ్రయులైన 19 మంది నిరుపేద దళిత కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని కోరారు. ఇళ్ల కేటాయింపు సమస్య పై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర రవాణ, ,బిసి సంక్షేమం, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసామని, మంత్రి నుంచి కలెక్టర్‌కు ఇళ్ల కేటాయింపు కై సూచనలు అందాయని, అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే బస్తి పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచార్చరు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వాసులు ఎంబి.కృష్ణ, జ్ఞానేశ్వర్,ఆనంద్ రావు వున్నారు.

## భక్తిశ్రద్దలతో సత్యనారాయణస్వామి రథోత్సవ ఊరేగింపు



అశోక్‌నగర్ సత్యనారాయణ స్వామి రథోత్సవ ఊరేగింపు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 9 ప్రభాతవార్త:** భక్తులు తిలకిస్తుండగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శుక్రవారం అశోక్‌నగర్ శ్రీ సత్యనారాయణస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి రథోత్సవ ఊరేగింపు కన్నులపండువగా సాగింది. ఆలయం ఫౌండర్ ట్రస్టీ పల్లెంపాటి వెంకటేశ్వర్లు తనయుడు పల్లెంపాటి వీరయ్య, ఆలయం ధర్మాధికారి నేతృత్వంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జగదునగరు శంకరాచార్య దక్షిణామ్నాయ శారదాపీఠేశ్వర అనంత, భారతీతీర్థమహాస్వామి, విధుశేఖర భారతీతీర్థస్వామి వారి ఆశీర్వ అనుగ్రహంతో జరిగిన ఈ ఉత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని రథాన్ని లాగుతూ ముందుకు సాగారు. ఆధ్యాత్మిక నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముందు సేవాకాలము తిరుప్పావై, హోమాదికాలు, బలిహరణ, గ్రామోత్సవం(ఊరేగింపు), అవబృంధస్నానములు వసంతోత్సవములు, పూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగం, విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణము, ధ్వజారహణము, ద్వాదశ ప్రదక్షిణలు, చతుర్వేద పారాయణ పండిత సత్కారం, యాజమాన ఆశీర్వచనము, నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ శ్రీపుష్పయాగోత్సవము(పవళింపుసేవ) ఉత్సవాలను నిర్వహించారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు



**యూసుఫ్‌గూడ, మే 9, ప్రభాతవార్త :**

బస్తీలలో నివసించే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయటం జరిగిందని నీలిమా ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ నీలిమా శ్రీనివాస్ తెలిపారు. ప్రతి నెల 9వ తేదీన నీలిమా 9 పేరుతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించటంతో పాటు వారికి మందులను పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. పెద్దసంఖ్యలో మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**నార్సింగి, మే 9 ప్రభాతవార్త :** గుర్తు తెలియని పురుషుడి మృతదేహంను నార్సింగి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 8.వ,తేదీన ఐదున్నర గంటల ప్రాంతంలో గండిపేట మండలం కోకాపేట్ జెమ్ నక్షత్ర అపార్టుమెంట్ వద్ద గుర్తు తెలియిన పురుషుడు మృతదేహం ఉందని నార్సింగి పెట్రోలింగ్ వాహనానికి సమాచారం అందింది. వెంటనే వాసు, అంజయ్యలు సంఘటనా స్థలానికి వెళ్లి మృతేదహంను పరిశీలించారు. మృతుడు 40.నుంచి 45.ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉంటా డని, మృతదేహంపై నలుపు రంగు చొక్కా, షార్ట్ ఉన్నాయి. మృతదేహంను ఎవరైనా గుర్తు పడుతారా అని స్థానికంగా పోలీసులు ఆరా తీస్తే ఇతడు చెత్త కాగితాలు ఏరుకుంటూ ఉం టాడని, ఆకలి దప్పికలతో మృతి చెంది ఉంటాడని స్థానికులు పోలీసులకు తెలిపారు. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించి,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే నేరుగా నార్సింగి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాని పోలీసులు వివరించారు.

## పాతబస్తీ అభివృద్ధి కోసం పాటు పడుతున్న ఎంఐఎం



కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్,మీరాలం ఎడిఈ కె.వెంకటేష్ గౌడ్,కార్పొరేటర్లు

**చార్మినార్,మే 9 ప్రభాతవార్త :**

పాతబస్తీ అభివృద్ధి కోసం ఎంఐఎం నిరంతరం కృషి చేస్తున్నదని బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ అన్నారు.మీరాలం సబ్ డివిజన్ పరిధిలోని చందూలాల్ బారాదరి సెక్షన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన 160 కె.వి.సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ముబీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించటానికి పాటు పడుతున్నానని తెలిపారు.మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండ విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలియజేశారు.ప్రజలు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చునని,క్షేత్ర స్థాయాలోనే విద్యుత్ ఉద్యోగులు,సిబ్బంది పరిష్కరిస్తారని ఆయన తెలిపారు.కాగా బహదూర్‌పురనియోజకవర్గం రంనాస్‌పుర డివిజన్ పరిధిలో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు,దూద్‌బౌలి డివిజన్ పరిధిలో నాలుగు విద్యుత్ ట్రాన్ ఫార్మర్లను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్లు ఖాదర్,సలీం,మీరాలం ఎడిఈ వెంకటేష్‌గౌడ్,ఎంఐఎం నాయకులు,విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని మాజీ డిఎస్పీపై డిసిపి ఫిర్యాదు

**కంటోన్మెంట్, మే 9 ప్రభాతవార్తః** ఆర్టీఐ చట్టాన్ని విశ్రాంత డీఎస్పీ నెల్సన్ దుర్వినియోగం చేయడంతో పాటు పోలీసు అధికారుల విధి నిర్వహణలో ఆటంకాలు కలిగిస్తున్నారని ఉత్తర మండలం డీసీపీ రష్మి పెరుమాళ్ ఈ నెల 7న మారేడుపల్లి పోలీసులకు ఫిర్యాదుచేశారు. వెస్ట్ మారేడుపల్లికి చెందిన నెల్సన్ నగర పోలీసు కమిషనర్‌ను కలిసి ఆర్టీఐ చట్టం కింద తన కుమారుడు సచేంద్ర అనురాగ్ ఆయుధం రెన్యువల్ చేయని లైసెన్సు బుక్ ప్రతిని ఇవ్వాలని కోరారు. అనురాగ్ 2016లో ఆయుధ లైసెన్సు రెన్యువల్ కోసం చెల్లించిన నగదును తిరిగి ఇవ్వాలని, గతంలో ఉత్తర మండలం డీసీపీలుగా కొన సాగిన ముగ్గురిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని కోరినట్లు ఆ ఫిర్యా దులో పేర్కొన్నారు. 2016 లో సచేంద్ర తన ఆయుధాన్ని రెన్యువల్ చేయాలని కోరుతూ యూజర్ ఛార్జీల కింద రూ.2 వేలు చెల్లించారు. అతని దరఖాస్తును క్షేత్రస్థా యిలో పరిశీలించిన పోలీసులు అనురాగ్తోపాటు నెల్సన్ మరో కుమారుడు సందీప్పై మూడు కేసులు ఉండడం వల్లే ఆయుధాన్ని రెన్యువల్ చేయలేదని తెలియజేశారు.

**ప్రేమ పేరుతో మైనర్ బాలికపై అత్యాచారం ...నిందితుడి రిమాండ్**

**కంటోన్మెంట్, మే 9 ప్రభాతవార్తః** ప్రేమ పేరుతో మైనర్ బాలికపైన అత్యాచారం చేసిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించిన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపిన వివరాల ప్రకారం .. ఉత్తర్ ప్రదేశ్‌కు రాష్ట్రానికి చెందిన ఓంరాజ్ సైని (20) బతుకుదెరువుకోసం బోయినపల్లికి వచ్చి చిన్న తోకట్ట వద్ద తనస్నేహితులతో కలిసి ఓ రూమ్‌లో అద్దెకు ఉంటున్నాడు. ఈ క్రమం లో ఇదే ప్రాంతంలో తల్లిదండ్రులతో నివాసం వుంటూ చదువుకుంటున్న పశ్చిమ బెంగాల్‌కు చేందిన ఓ మైనర్ బాలిక (16)తో నిందితుడికి గత సంవత్సరం నవంబర్ నెలలో పరిచయం ఏర్పడింది. తరువాత నిందితుడు బాధితురాలిని ప్రేమిస్తున్నాను అని తెలుపగా ఆమె కూడా అంగీకరించిందని తెలిపారు. దీంతో జనవరి నెలలో స్నేహితులు గది నుండి బయటకు వెళ్ళినప్పుడు నిందితుడు బాధితురాలిని తన గదికి తీసుకెళ్లాడు, అతను ప్రేమ, వివాహం పేరుతో ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకున్నాడని పేర్కొన్నారు. తర్వాత అతను బాధితురాలిని పెళ్లి చేసుకోకుండా తపించుకుని తిరుగుతుండటం ప్రారంభించాడని, బాధితురాలు తల్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు అంతరం రిమాండుకు తరలించారు

## అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్లు అరెస్ట్

**హైదరాబాద్, మే9, ప్రభాతవార్త:** వివిధ రకాలుగా ఆన్‌లైన్‌లో మోసాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్లను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయా కేసుల్లో బాధితుల ఖాతాల నుంచి బదిలీ అయిన రూ. కోటిన్నర నగదు ఫ్రిజ్ చేశారు. వాట్సాప్‌లో నకిలీ లింక్ మెస్సేజ్‌లు, స్టాక్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్, ఓటీపీ, బ్యాంకులావాదేవీలతో పాటు ఆయా రకాలుగా మోసాలకు పాల్పడుతున్న అంతరాష్ట్రంలో 22మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం పోలీసులు మరిన్ని వివరాలు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో నకిలీ వెబ్‌సైట్లతో 19 ప్రముఖ కంపెనీల బ్రాండ్లతో స్కిన్, హెయిర్ కేర్ ఉత్పత్తులను ప్రచారం చేస్తూ మోసగించాడు. అదేవిధంగా మరొకరిని ఇన్వెస్ట్‌మెంట్ పేరిట సైబర్ నేరగాడు పలుమార్లు చాటింగ్ చేస్తూ ఎంత ఇన్వెస్ట్ చేస్తే 70శాతం లాభాలుంటాని నమ్మబలికి రూ.17లక్షల 30వేలను సదరు నేరస్తుడు సూచించిన ఖాతాకు బదిలీ చేయించుకున్నాడు. తర్వాత పలుమార్లు ఫోన్‌చేసిన స్పందించకపోవడంతో మోసాపోయానని భావించి పోలీసులను ఆశ్రయించాడు. ఇలా రెండు కీలకమైన కేసుల ఆధారంగా టెక్నాలజీ సహాయంతో నేరగాళ్లను గుర్తించి ఢిల్లీ, బీహార్, మధ్య ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, వెస్ట్‌బెంగాల్ రాష్ట్రాల్లోని నేరగాళ్లను అదుపులోకి తీసుకుని నగరానికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. రాష్ట్రంలో వారిపై యాభై కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల నుంచి 31 మొబైల్‌ఫోన్లు,38 చెక్కులు, 5రబ్బర్ స్టాంప్‌లు,8పాస్‌బుక్స్,రెండు స్కానర్లు ,29డెబిట్‌కార్డ్లు,ఇరవై సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

## చౌడమ్మగుట్ట అమ్మవారికి ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**షాద్‌నగర్, మే 9, ప్రభాతవార్త:** షాద్‌నగర్ పట్టణంలోని చౌడమ్మగుట్టలో చౌడమ్మ అమ్మవారికి చౌడమ్మగుట్ట తండావాసులు కిషన్‌నాయక్, లింగంనాయక్, రమేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో పూజలు, ఆలయ పునఃనిర్మాణం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మోహన్‌సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, శ్రీనునాయక్, రాజ్‌కుమార్‌నాయక్, రవి, లచ్చిరాం, రాజునాయక్, శ్రీరామ్‌రెడ్డి పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్చండి

**-ఆమనగల్లు ఎంఈఓ పాండు**



బడిబాటలో పాల్గొన్న ఎంఈఓ పాండు, ప్రభుత్వ ఉపాధ్యాయులు

**ఆమనగల్లు, మే 9, ప్రభాతవార్త:** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆమనగల్లు ఎంఈఓ పాండు అన్నారు. ప్రభుత్వపాఠశాలలో నాణ్యమైనవిద్యతోపాటు విద్యార్థులు మరింతగా రాణించేందుకు ప్రత్యేకంగా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆమనగల్లుపట్టణంలో శుక్రవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు ఎంఈఓ పాండు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీకాంత్‌కాలనీ, ఉదయ్‌నగర్‌కాలనీ, ఎస్సీ కాలనీలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో అందించే విద్యాప్రమాణాల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫారం దుస్తులు అందిస్తున్నట్లు విద్యాధికారి పాండు వివరించారు. అంతేకాకుండా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన, ఉన్నతచదువులపై అవగాహన కల్పిస్తూ బోర్డు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు రాబడుతున్నట్లు ఆయన తెలిపారు. చిన్నారుల భవిష్యత్తుకు విద్య ఆవశ్యకతను వివరిస్తూ ప్రభుత్వపాఠశాలలో చదివిస్తే ఆర్థికభారం లేకుండా విద్య నభ్యసించవచ్చని ఎంఈఓ పాండు తల్లిదండ్రులకు తెలియజేశారు. కాగా ప్రభుత్వపాఠశాలలు ప్రతిశుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నది. కార్యక్రమంలో ఉన్నతపాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌పి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మృతిపట్ల నాయకుల నివాళి



ఘట్‌కేసర్‌లో సందీప్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, మే 9, ప్రభాతవార్త:** మావోయిస్టుల మందుపాతర పేలి ప్రాణాలు కోల్పోయిన గ్రేహౌండ్స్ ఏఆర్ కానిస్టేబుల్ తిక్క సందీప్‌కు నాయకులు నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సందీప్ అమర్‌హై అంటూ జోహార్లు అర్పించారు. నల్లబ్యాడ్జీలు ధరించి చౌరస్తా నుంచి అంబేద్కర్ నగర్ వరకు కొవ్వొత్తులు వెలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టుల దాడిలో సందీప్ ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని నాయకులు రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, సందీప్ మిత్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

**షాబాద్, మే 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైనవిద్య అందుతుందని మన్మర్రి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బసప్ప అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మన్మర్రిగ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వపాఠశాల వల్ల కలిగే లాభాలగురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనవిద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి పేదవిద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు తమవంతు కృషి చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అయితే ఇంటర్, డిగ్రీ చదివిన వారే పాఠాలు బోధిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో అయితే బిఈడి చదివిన వారు బోధిస్తారన్నారు. విద్యార్థులు ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దబడి, ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## త్యాగరాయ గానసభలో కవిత మహాసభ..

**కొత్తూర్, మార్చి 9, ప్రభాతవార్త:** తెలుగుభాష సేవలో విశిష్టపాత్ర అక్కి నర్సింహులుగౌడ్‌కు సాహిత్య సన్మానం. తెలుగుభాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవం సందర్భంగా త్యాగరాయ గానసభలో నిర్వహించిన తెలుగుభాష పట్టాభిషేకం కవితా సమ్మేళనంలో సాహిత్యప్రియుల సందడిమధ్య వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి తెలుగురాష్ట్రాలనుండి సుమారు 300మంది కవులు హాజరయ్యారు. ఈసందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు, కవి అక్కి నర్సింహులుగౌడ్‌ను వారు ఘనంగా సన్మానించారు. తెలుగు భాషసేవలో ఆయన చేసిన కృషిని నిర్వాహకులు ప్రశంసించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బడేసాబ్, గంట మనోహర్‌రెడ్డి, దైవజ్ఞశర్మ ఉన్నారు.

## నందివనపర్తిలో ఆయుష్ వైద్య శిబిరం

**యాచారం, మే 8, ప్రభాతవార్త:** యాచారం మండలపరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఆయుర్వేద ఉచిత వైద్యశిబిరాన్ని డా.ఇందిరా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా డా.ఇందిరా మాట్లాడుతూ, నందివనపర్తిగ్రామంలో ప్రతినెల రెండో గురువారం ఆయుర్వేదవైద్యశిబిరంనిర్వహించినట్లు తెలిపారు. ప్రాచీనకాలంనుండి వస్తున్న ఆయుర్వేద ఔషధాలు ఎంతగానోపనిచేస్తాయని తెలిపారు. ప్రజలు ఈఆయుర్వేద వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. కార్యక్రమంలో 117మంది రోగులకు ఉచితంగా షుగర్ పరీక్షలు వారికి మందులు పంపిణీచేసినట్లు పేర్కొన్నారు. అనేకవ్యాధులకు సంప్రదాయమైన వైద్యం ఆయుర్వేదంలో ప్రత్యేకంగా ఉన్నాయని రోగులకు వివరించారు.

# నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి



నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట రూరల్, మే 9, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక, మాచాపూర్, సీతారంపల్లి గ్రామాలలో శుక్రవారం సిద్దిపేట జిల్లాకలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి పర్యటించారు. ఆయా గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న గృహాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిర్మాణం పూర్తయి లబ్దిదారులకు అందజేసిన గృహాలకు డ్రైనేజీ వ్యవస్థ, మిషన్ భగీరథ కనెక్షన్‌వంటి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. నిర్మాణం చేపడుతున్న గృహాలను నాణ్యత ప్రమాణాలు పాటించి వేగంగా పూర్తి చేయాలన్నారు. లబ్దిదారులు ఎవరూ అధైర్యపడొద్దని ప్రభుత్వం అందరికి న్యాయం చేస్తుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడివో, ఎంపివో ఉన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గన్ని బ్యాగ్, లారీల కొరత, టార్పాలిన్ కవర్లు అందజేయాలని రైతులు కలెక్టర్‌ను కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెంటర్లలో అన్ని వసతులు ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. సెంటర్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా అధికారులను ఆదేశిస్తానని తెలిపారు.

# భూ సమస్యల ఎంట్రీలో తప్పిదాలకు అవకాశం ఇవ్వొద్దు

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



రెవెన్యు సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

**కొండాపూర్, మే 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొని రైతులతో భేటీ అయి మాట్లాడారు. ఈ భేటీలో రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. రైతులు సమర్పించిన దరఖాస్తుల్లో భూ సమస్యలను పేర్కొనే సమయంలో వాటిని పరిశీలిస్తూ, ఆన్‌లోన్‌లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని చెప్పారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు హితవు పలికారు. దరఖాస్తుల పరిశీలన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి, నూతన ఆర్ఓఆర్ చట్టం అమల్లోకి తెచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టు ప్రాతిపదికన మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పుగా ఉండడం, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావంలో మార్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద కొండాపూర్ మండలంలో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన మీదట, జిల్లాలోని మిగితా 9 మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలనుపరిష్కరించు కోవాలని సూచించారు. అంతకుముందు మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సదస్సులో ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్, ఉప తహసీల్దార్ మల్లేశం, ప్రదీప్, ఆర్ఐ రాజు రెవెన్యు సిబ్బంది రైతులు పాల్గొన్నారు



ప్రమాణస్వీకారం చేస్తున్న రామేశ్వర ఆలయ పాలక మండలి బాధ్యులు

## రామేశ్వర ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం

**ఝరాసంగం, మే 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో కొలువున్న రామేశ్వర ఆలయ పాలక మండలి బాధ్యులు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆలయ పాలక మండలి చైర్మన్‌గా రాజేందర్, ధర్మకర్తలుగా నాగమ్మ, నర్సింలు, సతీష్‌గౌడ్, బసప్ప, మొగులయ్యలు బాధ్యతలు స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు కార్యక్రమంలో ఈఓ శివరుద్రప్ప, కేతకి ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌పాటిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమంతరావు పాటిల్, నాయకులు ఉదయ్‌శంకర్ పాటిల్, మల్లయ్య స్వామి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## యువత, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**సిపి అనురాధ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** యువత, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకొవద్దని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. విద్యార్థులు, పిల్లలు, తల్లిదండ్రులు ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలైతే వారి వివరాలను పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూమ్ 8712667100కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసైతే డి అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలను మానిపించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి, ఇతర నిషేధితమత్తు పదార్థాలు స్వీకరించిన రవాణా చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ప్రజలు ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

**మిరుదొడ్డి, మే 9, ప్రభాతవార్త :** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని లింగుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలన్నారు. కారయనక్రమంలో మహేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ అర్బన్, మే 9 ప్రభాతవార్త:** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్, సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ నేడోక ప్రకటనలో తెలిపారు, ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుం దన్నారు, అభ్యర్థుల అర్హతలు, ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశం గా ఉండాలి) కనీసం 60 మార్కులతో, ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్), డిప్లొమా(సివిల్), బి.టెక్(సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత. దర ఖాస్తు విధానం, దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/ చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవకేంద్రాల్లో మాత్రమే), ఫీజువివరాలు ఓసి అభ్యర్థులకు రూ.10,000 బిసి అభ్యర్థులకు రూ.5,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500. లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704443476, 9398987337 నంబర్లకు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# యుద్ధంలో ఇండియా గెలవాలంటూ ప్రత్యేక పూజలు

### -కోటమైసమ్మ ఆలయంలో 41రోజుల విష్ణు సహస్రనామ పారాయణం



జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, మే 9, ప్రభాతవార్త:** మనం చేపట్టే ఎలాంటి కార్యకలాపాలకైనా ఆలోచనలే ఆధారమని, అవి మంచివైతే సత్సంకల్పాలకు శ్రీకారం చుడతాయని, చెడువైతే దుర్మార్గాలను ప్రేరేపిస్తాయని, అందుకే నిత్యం భగవన్నామ స్మరణతో జీవితాన్ని ప్రశాంతమయం చేసుకోవాలని విష్ణు సహస్రనామ పారాయణ మండలి అధ్యక్షుడు టి.స్వరాజ్ బాబు, కార్యదర్శి నక్కల నరసింహులు అన్నారు. విష్ణుసహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో గత 41రోజులుగా పట్టణంలోని రైతు కాలనీలోగల కోటమైసమ్మ ఆలయంలో రైతుకాలనీ సంక్షేమసంఘం, కోటమైసమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 41రోజులపాటు మండలం పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం కోటమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సీనియర్ జర్నలిస్టు, రైతు కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు ఎం.డి. ఖాజాపాష(కెపి) అన్నప్రసాదవితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పారాయణ మండలి అధ్యక్షుడు స్వరాజ్‌బాబు మాట్లాడుతూ స్థానికంగా విష్ణుసహస్ర పారాయణ మండలి ఏర్పాటుచేసి దాదాపు 2050మంది సభ్యులతో అనేక దేవాలయాలలో ప్రజల అభీష్టం మేరకు సహస్రపారాయణ కార్యక్రమాన్ని చేపడుతు న్నట్లు తెలిపారు. అన్నదానాలు, సామాజిక స్పృహతో కుట్టుమిషన్లు పంపిణీ తదితర కార్య క్రమాలను చేపట్టినట్లు వివరించారు. 41రోజుల పాటు సహకారం అందించిన కాలనీ సంక్షేసంఘం, కోటమైసమ్మ సేవాసమితి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కాలనీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల సభ్యులను శాలువాలతో సన్మానించారు. పారాయణం అనంతరం అమ్మవారికి పల్లకిసేవ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆర్టీసీ కాలనీకి చెందిన పేదమహిళ సుధకు మాజీ కౌన్సిలర్ మురళీమోహన్ (అప్పి) చేతుల మీదుగా కుట్టుమిషన్‌ను ఉచితంగా అందజేశారు.

**ఇండియా గెలుపు కోసం పూజలు..**

భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొని భీకర పోరాటం జరుగుతున్న నేపథ్యంలో ఇండియా ఘనవిజయం సాధించి, ఉగ్రవాదదేశాన్ని మట్టుపెట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో టెర్రరిస్టుల చేతిలో హతమైన భారత పౌరులు, జవాన్ల ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిముషాలు మౌనంపాటించారు. ఈకార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ బుచ్చిబాబు, కమిటీ సభ్యులు మల్లేష్‌గౌడ్, విజయరాములుగౌడ్, మారుతి, స్వాతి, శివ, సంపత్, మండలి సభ్యుడు శివ నాగయ్య, విజయరత్నం, మాణిక్యం, జనార్థన్, తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలో వంగూరి దంపతులు

**షాద్‌నగర్, మే 9, ప్రభాతవార్త:** సామాజికవేత్త, కవి, రచయిత వంగూరి గంగిరెడ్డి 41వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పది రూపాయలకే భోజనం అందించే కార్యక్రమానికి తనవంతు సాయం అందించారు. పట్టణంలోని విజయనగర్‌కాలనీలో అన్నపూర్ణాలయంలో శ్రీరామలింగేశ్వర సేవాసమితి సహకారంతో ఉపాధ్యాయ సేవావారధి కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు పదిరూపాయలకే భోజన కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం వందమంది భోజనానికిగాను గంగిరెడ్డి, పద్మజ దంపతులు ఆర్థికసహకారం అందించారు. ఈసందర్భంగా గంగిరెడ్డిదంపతులను నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో బద్యా, బుచ్చయ్య, వెంకటయ్య, పాతూరి బ్రహ్మయ్య, నందిగామ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెల ఉచిత కంటి ఆపరేషన్లు



ఆపరేషన్లకు బయలుదేరుతున్నవారితో నిర్వాహకులు కొట్ర మల్లేశ్

**ఆమనగల్లు, మే 9, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికిచెందిన శ్రీసాయి ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత కంటి ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కంటివైద్య నిపుణులు కొట్ర మల్లేశ్ తెలిపారు. ఆరోగ్యపరీక్షలతోపాటు దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. అందులో భాగంగానే శ్రీసాయి ఆప్టికల్స్ ఆవరణలో ఉచిత కంటిపరీక్షా శిబిరం నిర్వహించారు. మహిళలు, పురుషులు కలిసి 112మంది హాజరై కంటిపరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 68మంది దృష్టిలోపంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి అవసరమైన కంటి ఆపరేషన్లకు సిఫారసు చేశారు. సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో వీరికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు మల్లేశ్ తెలిపారు. ఉచితప్రయాణం, భోజనసౌకర్యం వసతులు కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతినెల జరిగే ఉచిత కంటి ఆరోగ్యశిబిరాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాకులు, కంటివైద్య నిపుణులు కొట్ర మల్లేష్ కోరారు. కార్యక్రమంలో కంటివైద్య నిపుణురాలు కొట్ర శ్రావణి, ఆప్టికల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటువ్యాధి రాకుండా టీకాలు

**-డా.దేవిరెడ్డి, అమ్డాపూర్ పశువైద్యాధికారి**



పశువులకు టీకాలు ఇస్తున్న పశువైద్యాధికారి డా.దేవిరెడ్డి

**మొయినాబాద్, మే 9, ప్రభాతవార్త:** పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు ఇవ్వడం జరిగింది, మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్ గ్రామ పశువైద్యాధికారి డా.దేవిరెడ్డి అమ్డాపూర్ తెలిపారు, శుక్రవారం డా.దేవిరెడ్డి, గ్రామంలో ఉన్నటువంటి పశువులకు అన్నింటికి ఇవ్వడం జరుగుతుందని, తెలిపారు. ఈకార్యాక్రమంలో భాగంగానే అమ్డా పూర్‌లో ఉన్నటువంటి పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరైతు, పాడి పశువులను పెంచుతున్నవారు, ముందస్తుగా పశువులకు గాలికుంటు టీకాలు ఇప్పించాలని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఓఎస్ రవి, రైతులు డా.దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎంపి

**మేడ్చల్, మే 9, ప్రభాతవార్త:** మేడ్చల్‌లో జరిగిన బిసి సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్‌యాదవ్ వివాహవేడుకల్లో బిసి సంక్షేమసంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని శివసాయికళ్యాణమండపంలో అరుణ్‌యాదవ్ వివాహవేడుకలు జరిగాయి. ఈవేడుకల్లో బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్కా కృష్ణయాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, జగన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం మేము సైతం..

**-ఎన్‌డిఎఫ్‌కు రూ.2లక్షల విరాళం ప్రకటించిన ఆర్బిఓఎల్**




ఎన్‌డిఎఫ్‌కు రూ.2లక్షల విరాళం ప్రకటించిన ఆర్బిఓఎల్

**తాండూరు, మే 9, ప్రభాతవార్త:** కాశ్మీర్ పహేల్గాంలో ముష్కరుల దుశ్చర్యకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం, సైన్యం విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ పట్ల గర్విస్తూ.. దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తాండూరులోని రాడికల్ బయో ఆర్గనిక్స్ లిమిటెడ్(ఆర్బిఓఎల్) సంస్థ దేశం పట్ల తన బాధ్యతను చాటుకుంది. సైనిక కుటుంబాల సంక్షేమం కోసం భారత సైన్యం ఏర్పాటు చేసిన జాతీయ రక్షణ నిధి(ఎన్‌డిఎఫ్)కు రూ.2లక్షల స్వచ్ఛంద విరాళాన్ని దేశ రక్షణ కోసం పోరాడుతున్న సైనికుల సంక్షేమం కోసం అందించింది. అలాగే దేశరక్షణకోసం భారతప్రభుత్వం, సైన్యం ఏ నిర్ణయం తీసుకున్నా ఆర్‌బిఓఎల్ సిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎండి సరళరెడ్డి, సిఎఫ్ఓ అరవపాలి వేణు, ఆర్‌బిఓఎల్ ఉద్యోగులు అండగా ఉంటామని, దేశంపట్ల తమబాధ్యతను చాటుతామని స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు

**-అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్**

**శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త:** అలియాబాద్ గ్రామానికి చెందిన బాధితులు శశిరేఖ వెంకటేశ్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ 52వేల రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌గ్రామానికి చెందిన బాధితులు అనారోగ్యంతో ఉన్న శశిరేఖ వెంకటేశ్‌కు ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్‌ఫండ్ 52వేల రూపాయల మంజూరు కావటంతో, ఆయన చెక్కును నివాసంలో బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పేదలను ఆదుకుంటుందని, వైద్యసేవలు అందించటానికి ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు. ప్రభుత్వం అందజేసిన సిఎం రిలీఫ్ ఫండ్ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.కృష్ణారెడ్డి, రుక్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



న్యాయ అవగాహన సదస్సులో న్యాయమూర్తి కవితదేవి

## ఝరాసంగంలో న్యాయ అవగాహన సదస్సు

**ఝరాసంగం, మే 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాయలంలో శుక్రవారం లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు.కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జీ కవితదేవి హాజరై మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళ సాధారణ చట్టాలపై అవగాహన ఉండాఅన్నారు. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు చట్టాలపై కొంత అవగాహన ఉండాల్సి అవసరం ఉందన్నారు. మండల లీగల్ సర్వీ సెస్ కార్యాలయాన్ని సంప్రదించి ఉచితంగా న్యాయం అందుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాణెన్న, ప్యానల్ న్యాయవాదులు రుద్రయ్యస్వామి, సామాజిక కార్యకర్త కోట ధనరాజ్, ఎంపిడిఓ సుధాకర్, తహసీల్దార్ తిరుమలరావు, ఎస్ఐ సాయితేజ, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వలంటీర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## 12 నుంచి ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు



ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం, పక్కన ఎల్లమ్మ తల్లి

**చౌటకూరు, మే 9, ప్రభాతవార్త:** శ్రీరేణుక మాత ఆలయ వార్సికోత్స వాలను ఈ నెల 12, 13వ తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించేం దుకు ఆలయ కమిటీ బాధ్యులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామంలో మూడేళ్ల క్రితం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతి ష్టాపన చేసి ఆలయ మండపాన్ని నిర్మించి నిత్యం పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా రెండు రోజుల పాటు కనుల పండువగా జరిగే వార్షికోత్సవాలకు గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు. 12న గంగకు పోవుట, తెప్పోత్సోవం, పూజాకార్యక్రమాలు, 13న రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని మహర్షి కళ్యాణోత్సవం, బోనాల ఊరేగింపు, ఆలయానికి చేరుకున్న భక్తులకు ప్రసాద వితరణ (అన్నదానం) నిర్వహించనున్నారు.

## నేత్రపర్వంగా అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

### -ప్రత్యేక పూజలు చేసిన ఆదర్శ్‌రెడ్డి



అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో ఆదర్శ్‌రెడ్డి దృశ్యం

**రామచంద్రాపురం, మే 9, ప్రభాతవార్త:** రామంచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఈఎస్ఐ ఫెన్సింగ్ ఏరియాలో శుక్రవారం అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నేత్ర పర్వకంగా కొనసాగాయి. విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, కొండల్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పడిపోయిన చెట్టు-పట్టించుకోని అధికారులు



రోడ్డుపై చెట్టు పడి మూడు రోజులైనప్పటికి తొలగించని అధికారులు

**చిన్నశంకరంపేట, మే 9,ప్రభాతవార్త:** చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోతే అది తొలగించాలని బాధ్యత ఎవరిది.... సంబంధిత పంచాయతీ అధికారు లది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా చెట్టును తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. రెండు, మూడు రోజుల ముందు వీచిన ఈదురు గాలులకు మండల పరిధి ఖాజాపూర్‌లో ఒక చెట్టు రోడ్డుకు అడ్డంగా పడి పోయింది. ఇప్పటికీ అధికారులు చెట్టును రోడ్డు నుండి తొలగించలేదు. తూతూ మంత్రంగా కొద్దిగా పక్కకుజరిపి చేతులు దులుపుకున్నారు. దీంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పడిపోయిన చెట్టును తోలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులు వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంఇవో పుష్పవేణి

**చిన్నశంకరంపేట, మే 9, ప్రభాతవార్త:** విద్యార్థులు వేసవి శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి పుష్పవేణి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యార్థుల వేసవి శిభిరాన్ని మండల విద్యాధికారి పుష్పవేని శుక్రవారం పరిశీలించారు. ఈ వేసవి శిభిరంలో విద్యార్థులు చేస్తున్న కంప్యూటర్ విద్య, వ్యాయమ విద్య, అల్లికలు, డ్రాయింగ్ వంటివి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈ వేసవి శిభిరం వినోదంతో పాటు విజ్ఞానం పొందటానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ నాగరాజు, డాటా ఎంట్రి ఆపరేటర్ దామోదర్, యంఐసి అమృత తదితరులు పాల్గొన్నారు.



వేసవి శిబిరాన్ని పరిశీలిస్తున్న మండల విద్యాధికారి పుష్పవేణి

# బాలల భవిష్యత్తు మీ చేతుల్లోనే : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, మే 9 ప్రభాతవార్త :**

బాలల భవిష్యత్తు మీచేతుల్లోనే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మినీ అంగన్‌వాడీ టీచర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మినీ అంగన్‌వాడీ టీచర్ల నుండి మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా ప్రభుత్వం నియమించిందని, అలాగే వారి వేతనాలను రూ. 7800 నుండి రూ.13600 వరకు పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడికి ధన్యవా దాలు తెలిపారు. అంగన్‌వాడీ స్కూల్ పిల్లల భవి ష్యత్తుకు మొదటిమెట్టని, పిల్లలకు విద్య, నడవడిక మంచి పద్ధతిలో నేర్పడం అంగన్‌వాడీ టీచర్ల చేతి లో ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరం నుండి నర్సరీ, ఎల్‌కెజి, యుకెజిలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అంగన్ వాడి కేంద్రాలలో ప్రభుత్వం నుండి వచ్చే పౌష్టి కాహారాన్ని గర్భిణీలకు, చిన్నపిల్లలకు సమయానికి అందించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే విధు లను సక్రమంగా నిర్వహించలన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం సమ స్యలపై స్పందించలేదన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభు త్వంలో మినీ అంగన్‌వాడీ టీచర్ల నుండి మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా ప్రభుత్వం నియమించిందున ఎంతో సంతోషంగా ఉందని వారు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ దారం శంకర్ సెట్, రాజు, మాజీ సర్పంచ్, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, అధికారులు, ఆయాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



చందాపూర్‌లో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న తహసీల్దార్ అబ్దుల్ మన్నన్

## సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి : తహసీల్దార్

**చిన్నశంకరంపేట, మే 9, ప్రభాతవార్త:** సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని తహసీల్దార్ అబ్దుల్ మన్నన్ అన్నారు. శుక్రవారం మండల పరిధి కొండాపూర్, చందాపూర్‌లో చౌకధరల దుకాణాన్ని, సన్న బియ్యం పంపిణిని పరిశీలించారు. ఈ సందర ్భగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణిలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వద్దన్నారు. నాణ్యతలేని సన్న బ్యిం వస్తే వాటిని తిరిగి పంపించాలని రేషన్ డీలర్లకు సూచించారు. అనంతరం ఆయన స్వయంగా లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణి చేశారు. ఆయన వెంట రేషన్ డీలర్ మోహన్, శేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, మే 9, ప్రభాతవార్త:** నేడు(శనివారం) విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ దినకర్ బాబు తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహి స్తున్న వేసవి కాలం ప్రణాళికలో భాగంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంత రాయం ఏర్పడకుండా ఉండేందుకు చెట్ల కొమ్మలు తిసివేయడం, మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో చిన్నశంకరంపేట మండల పరిధిలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనూ కార్పొరేట్ స్థాయి విద్య



వట్టిపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, మే 9 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయురాలు సరోజ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, గ్రామ నాయకులతో కలిసి ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న, బడీడు పిల్లల ఇళ్ళకు వెళ్ళి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ప్రభుత్వం పౌష్టికాహారం అంద జేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, పరశురాం, మల్లయ్య, స్వామి, శ్రీనివాస్, రంజిత్, సౌజన్య, రాజు, అంగన్వాడీ టీచర్, ఎస్ఎంసి చైర్మన్ భవాని, పాఠశాల శ్రేయోభిలాషులు వెంకట్రాంరెడ్డి, విద్యాధర్, చంద్ర మౌళి, దేవదానం, జాని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను డివిజన్ కేంద్రాలలో నిర్వహించాలి

### పిఆర్‌టియు టిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ

**మెదక్ అర్బన్, మే 9, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులకు ప్రభుత్వం వేసవి సెలవుల్లో ఇస్తున్నటువంటి శిక్షణ తరగతులను జిల్లా కేంద్రంలో కాకుండా డివిజనల్ కేంద్రాలలో ఏర్పాటు చేయా లని మండల స్థాయిలో ఇచ్చే శిక్షణ తరగతులను రవాణా సౌకర్యాల దృష్ట్యా వేసేవి తీవ్రత దృష్ట్యా రెండు మూడు మండలాలను కలిపి ఒకే దగ్గర శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని కొందరు ఉపాధ్యాయులు అత్యవసర పనుల దృష్ట్యా ఒక స్పెల్‌కు హాజరు కాలేక పోతే రెండవ స్పెల్ అనుమతించాలని పిఆర్టియు టియస్ మెదక్ జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు సుంకరి కృష్ణ ,సామ్యా నాయక్‌లు గౌరవ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ని కోరారు. అందుకు గానూ డి ఈ ఓ జిల్లా శాఖ ఇతర అధికారులతో చర్చించి సరైన నిర్ణయం తీసుకుంటానని వారికి చెప్పారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## కవిత్వానికి సమాజమే పునాది

**సిద్దిపేట అర్బన్, మే 9, ప్రభాతవార్త:** కవిత్వానికి సమాజమే పునాది అని ఎన్.వేణుగోపాల్ అన్నారు.సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సిద్దిపేటకు చెందిన ప్రముఖ కవి అలాజిపూర్ కిషన్ కవిత్తం పుస్తకాలు'పేగు తెగినపాట' వడిసెల పుస్తకావిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. కవిత్వానికి సామాజిక నేపథ్యమే పునాదిగా రచనలు చేస్తే ఆ రచన సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. వ్యక్తిగతమైన సాహిత్యం ఎక్కువ కాలం నిలబడదన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, టీఎస్జీవో మాజీ అధ్యక్షులు దేవిప్రసాద్, కవి నందిని సిధారెడ్డి,సామాజిక ఉద్యమకారుడు దారం మల్లారెడ్డి, మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సిద్దెంకి యాదగిరి, తోట అశోక్,అలాజ్‌పూర్ శ్రీనివాస్, రఘునందన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సాగు పద్దతులపై అవగాహన



మాట్లాడతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

**మిరుదొడ్డి, మే 9, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రొ॥జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయశాఖ సాహకారంతో శుక్రవారం రైతు లకు మెరుగైన సాగు పద్దతులపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డా॥ ఎ. రమాదేవి యూరియా వినియోగం,రసాయనాల అవసరాల వినియోగం,నేల సంరక్షణ,ఖరీఫ్‌లో రైతులు ఉపయోగించే విత్తనాలు కొనుగోలు చేసే సమయం లో రశీదు భద్రపర్చుకోవడంతదితర అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త ఎ.సరిత పంటల్లో సాగునీటి ఆదా, ప్రత్యామ్నాయ పంటల సాగు,చెట్ల పెంపకం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. అయిల్‌ఫెడ్ జిల్లా అధికారి భాస్కర్‌రెడ్డి అయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి మల్లేశం తదితరులు మాట్లాడారు. సదస్సులో ఉద్యానవనశాఖ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రేఖ, అఖిల్, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## బిజెపి హత్నూర మండల అధ్యక్షుడిగా నాగ ప్రభుగౌడ్

**హత్నూర మే 9 ప్రభాతవార్త :** బిజెపి మండల అధ్యక్షులుగా రెండోసారి నాగ ప్రభు గౌడ్ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని శుక్రవారం నాడు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మండల అధ్యక్షుని నియామక నియామక పత్రాన్ని నాగ ప్రభు గౌడ్ కు అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బిట్ల మహేష్, చంద్రం గౌడ్, రాజేష్ కుమార్ హనుమంతు రామ్ రెడ్డి నాకే గౌడ్ తదితరులు పాల్గొన్నారు



నియామక పత్రాన్ని అందచేస్తున్న జిల్లా అధ్యక్షుడు

# పేదలకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, మే 9 ప్రభాతవార్త**

గరీబోళ్లకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. నారాయణ ఖేడ్‌లోని జూకల్ శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శుక్రవారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారు లతో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి ఆదేశాలతో అసంపూర్తిగా ఉన్నవాటికి అవ సరమయ్యే పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూమ్ కంప్లీట్ కోసం ప్రభుత్వంతో రావాల్సిన బకాయిలను విడు దల చేయిస్తానని, మిగిలినపనులు శానిటరీ వర్క్స్, నీటివసతి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజమైన గరీబోళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామన్నారు. గత ప్రభు త్వంలో మంజూరు చేసిన లిస్టులో అనర్హులుంటే వెంటనే తొలగిస్తామన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గత సంవత్సరం 6 కోట్లు డబల్‌బెడ్‌రూమ్ కంప్లీట్ కోసం మంజూరు చేశారన్నారు. కొత్త జీఎస్టీ పెరగడంతో పాత జిఎస్టి ప్రకారం బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ కోరార న్నారు. పాత జిఎస్టి ప్రకారమే పేమెంట్‌చేయడానికి చూస్తున్నామని చెప్పారు. ఇంస్టాల్ స్ట్రక్చర్ బిల్లులు 1 కోటి 50 లక్షలు కేటాయించామన్నారు. కాంట్రా క్టర్స్‌కు బిల్లు రాలేదని చెప్పారు. కన్వెన్షన్ హాల్, మున్సిపల్ వాచ్‌మెన్‌ని నియమిస్తామన్నారు. పాత కాంటాక్ట్ ద్వారానే కంప్లీట్ చేస్తామన్నారు. పేదలకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామన్నారు. గతంలో ఇచ్చిన పార్టీ కార్యకర్తలకు అనర్హులకు చోటు లేద న్నారు. నర్సాపూర్, నామిలిమేట్ గ్రామాలలో భూమి కోల్పోయిన అర్హులకు 20 డబుల్ బెడ్‌రూమ్ లో చోటు ఇస్తామన్నారు. ఫస్ట్ సెకండ్ థర్డ్ లిస్టు లో అర్హులై ఉండి ఇందిరమ్మ ఇండ్లు రాని వాళ్ళు మళ్లీ ఎంపీడీవోకు అప్లై చేస్తే హౌసింగ్ డిపార్ట్మెంట్ ఇంక్వైరీ చేసి మళ్లీ మంజూరు చేస్తారన్నారు. నారా యణఖేడ్ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. అదనంగా 20 అంటే 4280 ఇండ్లు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హౌసింగ్ అధికారులు మున్సిపల్ కమిషనర్, మేనేజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి తదతరులు

## చౌటకూరులో బడిబాట

**చౌటకూరు, మే 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని తల్లిదండ్రులు, ప్రముఖు లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ మాట్లాడుతూ తల్లిదండ్రులు అన్ని సౌకర్యాలు (సుశిక్షుతులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు, మధ్యాహ్న భోజనం తదితర) ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు చిన్నారులను చదువు అందుకునేందుకు పంపించా లన్నారు. ప్రైవేటు పాఠశాలలకు పంపి డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల విడుదలైన 10 తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ప్రీతం నాయక్, శైలజ, ఉపాధ్యాయులు సి మోహన్‌రెడ్డి, భాస్కర్, రవీందర్, మల్లేశం, ఏలీషా, విజయ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పోసానిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**చౌటకూరు, మే 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోసానిపల్లిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ అను దీప్ పరిశీలించారు. కేంద్రానికి రైతులు తరలించిన ధాన్యాన్ని వెను వెంటనే తూకం వేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఫిర్యాదులపై తహసీ ల్దార్ కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు. వేసవిలో ఎండలు మండుతున్నం దున కేంద్రంవద్ద విధిగా నీడ, తాగునీటి సౌకర్యాలు ఉండేలా చేసుకోవాలని బాధ్యులకు సూచించారు. గన్నీ సంచుల సరఫరాలో ఇబ్బందులు వస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కేంద్రానికి ధాన్యం వచ్చిన వెంటనే తూకం వేసి రైసు మిల్లుకు,గోదాముకు పంపేలా చేయాలన్నారు.

## పుల్‌కల్ గ్యాస్ ఏజెన్సీ తనిఖీ

**పుల్‌కల్, మే 9, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీని గురువారం పౌర సరఫరాల శాఖ అధికారుల శాఖ డిప్యూటీ తహసీల్దార్ స్వరూప, మహమ్మద్ సాజీద్దీన్‌లు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఎల్‌పీజీ సిలెండర్‌త పాటు ఇతరాత్ర సమాచారాన్ని బరఉ్డపై డిఎస్ప్లే చేయడం లేదని, ప్రతి నెల జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో సమర్పించే సీ ఫాంను అందచేయడం లేదన్నారు. ఆన్‌లైన్ బ్యాలెన్, గోదాం బ్యాలెన్స్ సక్రమంగానే ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎల్‌పీజీ సిలెండర్‌లను అందచేయాలని నిర్వాహకులకు అధికారులు సూచించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, మే 9 (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌కు చెందిన మీసాల ఉప్పలమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ భాస్కర్‌చేత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట మహేష్, రాజు, జాలని యాదగిరి ఉన్నారు.

## అధిక తై బజార్ వసూళ్లను అరికట్టాలి

### చిరు వ్యాపారుల డిమాండ్

**పటాన్‌చెరు, మే 9, ప్రభాతవార్త :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్, చిట్కుల్, పాషా మైలారం గ్రామాలలో తైబజార్‌కు సంబం ధించి చిరువ్యాపారుల నుండి నిర్ణీత ధరకంటే పది రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారని, దీనిని అరికట్టాలని, కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలంటూ ఇస్నాపూర్ పరిధిలోని చిరు వ్యాపారులు శుక్రవారం సమావేశమై ప్రభుత్వానికి విన్నపం చేశారు. ఆదివారం మార్కెట్లో 30 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా 200 నుంచి 400 వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. సంవత్సరానికి దుకాణపు లైసెన్స్ 2000 రూపా యల స్థానంలో రోజు 200 చొప్పున వసూలు చేస్తున్నారని వారు ఆరోపిం చారు. చిరు వ్యాపారుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న విధానాన్ని అరికట్టాలని వారు సంబంధిత అధికారులు కోరారు. ఇదే విషయమై సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని అన్నారు.



సమావేశమైన చిరు వ్యాపారులు




పోలీసుల అదుపులో తప్పుడు సమాచారం ఇస్తున్న సురేష్

## తప్పుడు సమాచారం ఇస్తున్న వ్యక్తి అరెస్ట్

**సిర్గాపూర్, మే 9, ప్రభాతవార్త:** తాగిన మైకంలో తప్పుడు సమాచారం (100కు డయల్ చేయడం) ఇస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఈ సంఘటనుకు సంబంధించి ఎస్ఐ వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం... మండలపరిధిలోని పెద్దముబారక్‌పూర్ గ్రామానికి చెందిన నాయకిని సురేష్ (23) తాగిన మత్తులో 6 మాసాలలో 77 మార్లు 100కు కాల్‌చేసి రోజుకో పేరు చెబుతూ, ఊరు పేరు మార్చుకుంటే ఆత్మహత్య చేసుకుంటున్నానని, భార్య తప్పిపోయిందని, మద్యంసేవించాలని పెట్రోల్ పోసుకుంటున్నానని, అర్జెంట్‌గా ఉందని రోజుకో తీరులో 100కు కాల్‌చేస్తూ తప్పుడు సమాచారం ఇస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. తప్పుడు సమాచారంతో పోలీసుల విధులకు ఆటంకం కల్గిస్తున్న వ్యక్తులు ఎంతటివారైనా చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. అత్యవసరంలో ఉన్నవారే 100కు కాల్‌చేయాలని ప్రజలకు ఎస్ఐ సూచించారు.

## అదుపుతప్పిన బైక్.. వ్యక్తి మృతి

**చౌటకూరు, మే 9, ప్రభాతవార్త:** బైక్ అదుపుతప్పిన ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో గురువా రం జరిగింది. పుల్‌కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం... మండల పరిధిలోని డాకూర్ గ్రామానికి చెందిన పీర్ల సుధాకర్(60) జోగి పేట నుంచి సంగారెడ్డికి ద్విచక్ర వాహనం (టిఎస్ 15ఎఫ్‌క్యూ 2338)పై వెళుతుండగా బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన అమర్చిన మెటల్ బీమ్ బారి యర్‌ను ఢీకొనడంతో సుధాకర్ అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుడి భార్య పీర్ల గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ వివరించారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**పుల్‌కల్, మే 9, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టు నీటిలో గల్లంతైన వ్యక్తి మృతదేహాన్ని గురువారం రాత్రి లభ్యమైనట్లు ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... కొండాపూర్ మండలం కిష్టయ్య గూడెం గ్రామానికి చెందిన దుర్గయ్య(39) ఈనెల 4వ తేదీన సింగూరులో బంధువుల ఇంట్లో జరిగిన దినకర్మ కార్యక్రమానికి వెళ్లాడు. రెండు రోజుల క్రితం నీటి పారుదల శాఖ అతిథిగృహం వెనుకగల క్యారీల్లోకి కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లిన దుర్గయ్య నీటిల పడి గల్లంతయ్యాడన్నారు. గురు వారం రాత్రి నీటిలో మృతదేహం కనపించింది. ఆ మృతదేహం దుర్గయ్య దిగా గుర్తించామన్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని ఎస్ఐ వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**వర్గల్, మే 9 (ప్రభాతవార్త):** ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడడం తో వృద్ధుడు మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం మాదారం, గిర్మా పూర్ గ్రామాల మధ్య జరిగింది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాలిలా వున్నాయి. నర్సాపూర్ మండలం దొంతి గ్రామానికి చెందిన దేవోల్ల పోచయ్య(70) శుక్రవారం తన టివిఎస్ ఎక్సల్‌పై వెళ్తుండగా వర్గల్ మండలం మాదారం-గిర్మాపూర్ గ్రామాల మధ్య మూలమలుపు వద్ద అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో పోచయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుమారుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.